# పశు సంవర్ధకం

1. మన దేశానికి చెందిన వాటిలో ఏ జాతి గేదెలు మిగతావాటికంటే ఎక్కువ పాలు ఇస్తాయి?

జ. ముర్రజాతి గేదెలు

2. జెర్సీ జాతి ఆవుల జన్మస్థలం ఏది?

జ. ఇంగ్లిష్ చానల్‌లో జెర్సీ ద్వీపాలు

3. హోలిస్టేన్ జాతి ఆవు రోజుకు సరాసరి ఎన్ని లీటర్ల పాలిస్తుంది?

జ. 8 లీటర్లు

4. ప్రపంచంలో ఎక్కువ పాలిచ్చే ఆవుల జాతి ఏది?

జ. హోలిస్టేన్

5. హోలిస్టేన్ జాతి ఆవుల జన్మస్థలం ఏది?

జ. నెదర్లాండ్స్ (హాలండ్)

6. హర్యానా జాతి ఆవుల ముఖ్య లక్షణం ఏది?

జ. పొట్టి కొమ్ములు, చిన్న చెవులు

7. మంచి పని సామర్థ్యం, ఉష్ణోగ్రతను తట్టుకొని, వేగంగా దున్నడానికి ఉపయోగపడే ఎద్దులు ఏవి?

జ. హర్యానా, ఒంగోలు ఎద్దులు

8. ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమైన గొర్రెల జాతులు ఏవి?

జ. నెల్లూరు, దక్కన్ జాతి గొర్రెలు

9. మాంసం కోసం పెంచే కోళ్ళనేమంటారు?

జ. బ్రాయిలర్స్

10. ఎక్కువ గుడ్లు పెట్టే కోళ్లు ఏవి?

జ. వైట్ లెగ్ హార్న్

SAKSHI

11. చేపల్లో లభించే విటమిన్లు?
జ. ఎ, డి విటమిన్లు

12. చేపల్లో సుమారు ఎంత శాతం ప్రొటీన్స్ (మాంసకృత్తులు) ఉంటాయి?
జ. 15 నుంచి 25%

13. మట్టగిడస (బుదరమట్ట) శాస్త్రీయ నామం?
జ. చెన్న పంక్టేటా

14. స్కోలియోడాన్ శాస్త్రీయ నామాన్ని కలిగిన చేప ఏది?
జ. సొర చేప

15. బొచ్చె చేప శాస్త్రీయ నామం?
జ. కట్ల కట్ల

16. సుడుము చేప శాస్త్రీయ నామం?
జ. లాక్టేరియస్ లాక్టేరియస్

17. గుడ్లు పెట్టే చేపలనేమంటారు?
జ. బ్రీడర్స్

18. అప్పుడే గుడ్ల నుంచి బయటకు వచ్చిన చేపలనేమంటారు?
జ. స్పాన్

19. చేపల నుంచి విడుదలయ్యే శుక్లాన్ని ఏమంటారు?
జ. మిల్ట్

20. చేపలను పెంచడాకి మొదటి దశలో ఉపయోగించే కుంటలనేమంటారు?
జ. నర్సరీ కుంట

21. స్టాకింగ్ కుంటల్లో చేపలు ఏ సైజులో ఉంటాయి?
జ. 100 మి.మీ. పైగా

SAKSHI

22. నీటి మీద తేలుతూ ఉండి చిన్న మొక్కలు, జంతువుల సముదాయలనేమంటారు?

జ. ప్లవకాలు

23. చేపలను రవాణా చేసే ముందు దేనితో కడగాలి?

జ. క్లోరిన్ నీటితో

24. ఆపరేషన్ ఫ్లడ్ లేదా వైట్ రెవల్యూషన్ ఏ విషయాన్ని తెలియజేస్తుంది?

జ. పాల ఉత్పత్తి

25. సూపర్ ఒవ్యులేషన్ కోసం వాడే హార్మోన్ ఏది?

జ. సీరమ్ గొనాడోట్రాపిన్

26. ఆవుల శుక్లాన్ని ఎన్నేళ్ల వరకు నిలువ చేస్తారు?

జ. 10-12 సం॥లు

27. కోడి ఏ ప్రజాతికి చెందింది?

జ. గాలస్

28. గుడ్లను పెట్టే కోళ్లనేమంటారు?

జ. లేయర్స్

29. దేశీ రకాల పక్షులకు ఉదాహరణ ఏది?

జ. అసిల్, చిట్టగాంగ్, ఘాగుస్

30. గుడ్లు పెట్టడానికి మంచి రకపు కోడి ఏది?

– మెడిటరేనియన్

31. అమెరికన్ పక్షుల గుడ్లు ఏ రంగులో ఉంటాయి?

జ. బూడిద రంగు

32. కోళ్ల ముక్కును కత్తిరించడాన్ని ఏమంటారు?

జ. డీ బీకింగ్

SAKSHI

33. 10 వారాల కోడి సుమారు ఎన్ని కిలోల ఆహారాన్ని జీర్ణం చేసుకోగలదు?

జ. 3 కిలోలు

34. కోళ్లలో బాక్టీరియా సంబంధ వ్యాధులు ఏవి?

జ. కోళ్ల కలరా, సాల్మోనిలోసిస్, కొరైజా

35. మశూచి, కొక్కెర (రన్‌రికెట్) వ్యాధులు వేటి ద్వారా సంభవిస్తాయి?

జ. వైరస్

36. కాక్సిడియోసిస్ అనేది ఏ రకమైన పరాన్నజీవి?

జ. అంతర పరాన్న జీవి

37. 10 వారాల పెరిగిన బ్రాయిలర్ కోడి సుమారు ఎంత మాంసాన్ని ఇవ్వగలదు?

జ. 2 కేజీల వరకు

38. పొలస చేప శాస్త్రీయ నామం?

జ. హిల్సా హిల్సా

39. రైతుకు మొదటి పంట వరి అయినట్లయితే రెండో పంట ఏది?

జ. చేపల పెంపకం

40. నర్సరీ, స్టాకింగ్ కుంటల మధ్య ఉండేది ఏది?

జ. రేరింగ్

41. నర్సరీకుంట లోతు సుమారుగా ఎంత ఉంటుంది?

జ. 1.2 నుంచి 1.5 మీ.

42. స్టాకింక్ కుంట విస్తీర్ణం ఎంత?

జ. 2.0 హెక్టార్లు

43. కుంటలో ఒకటి కంటే ఎక్కువ రకాల చేపలను పెంచడాన్ని ఏమంటారు?

జ. కాంపోజిట్ కల్చర్

SAKSHI

44. చేపలు నిల్వచేయడంలో చేపలను, ఐస్‌ను ఏ నిష్పత్తిలో ఉంచుతారు?

జ. 1 : 1

45. చేపలను నిలువ చేసే ముందు డబ్బాల్లో ఏ బాక్టీరియాను లేకుండా చూసుకోవాలి?

జ. క్లాస్ట్రీడియం బొటులినం

46. చేప కుంటను ఏ ఋతువులో నిర్మించాలి?

జ. వేసవి కాలం

47. చేపల కుంటలలో కలుపు మొక్కలను అదుపులో ఉంచే చేపలు ఏవి?

జ. టిలాపియా మోసాంబిక్, సైప్రినస్ కార్పియో

48. వాలుగ చేప శాస్త్రీయ నామం ఏమిటి?

జ. వెల్లగో అట్టు

49. శ్రేష్టమైన ఉన్నిని ఇచ్చే గొర్రెలు?

జ. మెరైనో జాతి

50. మాంసం కోసం పెంచే మేకల జాతి?

జ. అంగోరా జాతి

51. చేపల పెంపకం గురించి ఏ గ్రంథంలో వివరించారు?

జ. కౌటిల్యుని అర్థశాస్త్రం

52. చేపలు, రొయ్యలు, పీతలు, ములస్కలు, నీటి మొక్కల పెంపకాన్ని ఏమంటారు?

జ. ఆక్వాకల్చర్

53. ప్రపంచం మొత్తం మీద పెంపకానికి అనువైన చేపల జాతులు సుమారు ఎన్ని ఉన్నాయి?

జ. 300

54. భారతదేశంలో అనువైన జాతులు?

జ. 10–15



SAKSHI

55. ముత్యపు చిప్పలు, సముద్ర కలుపు మొక్కల పెంపకాన్ని ఏమంటారు?
జ. మారికల్చర్

56. శానిటరీ చేప అని దేన్ని వ్యవహరిస్తారు?
జ. బంగారు తీగ (సిప్రినస్ కార్పియో)

57. నీళ్లు లేకుండా చాలా కాలం బతికే చేపలు ఏవి?
జ. జెల్లలు(cat fishes)

58. ప్రపంచంలో అతి పెద్ద సముద్రపు రొయ్య ఏది?
జ. జంబోటైగర్ రొయ్య (పీనియస్ మోనోడాన్)

59. అగర్, అగరాయిడ్, అల్జిన్ అనేవి దేని నుంచి తీస్తారు?
జ. సముద్ర శైవలాలు

60. మన దేశంలో చేపల సగటు వినియోగం సంవత్సరానికి సుమారుగా ఎంత?
జ. 4 కేజీ

61. అమెరికాలో సంవత్సరానికి సగటు వినియోగం ఎంత?
జ. 15 కేజీ

62. చేపల్లో కృత్రిమంగా సంతానోత్పత్తిని జరపడానికి ఏ ఇంజెక్షన్ చేస్తారు?
జ. పీయూష గ్రంథి

63. కోళ్ల పరిశ్రమ ఒక పరిశ్రమగా ఏ రాష్ట్రంలో ఎప్పుడు ప్రారంభమైంది?
జ. ఉత్తరప్రదేశ్ (1912)

64. గుడ్ల ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉన్న రాష్ట్రం?
జ. ఆంధ్రప్రదేశ్

65. గుడ్ల అమ్మకంలో సదుపాయాలు కల్పించుకున్న సంస్థ?
జ. NEEC (నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ)

66. కోళ్లు ఒకదానికొకటి పొడుచుకోవడం, ఇతర కోళ్లను తినడం మొదలైన వాటిని ఏమంటారు?

జ. కానిబాలిజం లేదా ప్రికింగ్

67. కోరైజా అను కోళ్లలో వచ్చే వ్యాధి ఏ సూక్ష్మజీవి ద్వారా సంభవిస్తుంది?

జ. హీమోఫీలస్ అను బాక్టీరియా

68. ముర్రజాతి గేదెలు ఏ రాష్ట్రానికి చెందాయి?

జ. పంజాబ్

69. జీన్ క్లోనింగ్ టెక్నాలజీకి శ్రీకారం చుట్టిన దేశం ఏది?

జ. నెదర్లాండ్

70. శ్వేత విప్లవ పితామహుడు ఎవరు?

జ. కురియన్

SAKSHI